క్లుప్తంగా

స్నేహపురి కాలనీ అధ్యక్షుడిగా రాంరెడ్డి

తుర్కయంజాల్: పట్టణ పరిధిలోని ఇంజాపూర్ స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జీ రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ కాలనీ సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నిక నిర్వాహణ కమిటీ సభ్యులుగా వి.భాస్కరాచారి, ఎల్. కిషన్ సింగ్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య తదితరులు వ్యవహరించారు.

వీరశైవ లింగాయత్‌లకూ చేయూతనివ్వాలి

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్



మాట్లాడుతున్న శివకుమార్

ఇబ్రహీంపట్నం: బీసీల తరహాలో వీరశైవ లింగాయత్‌లకూ రూ. లక్ష ఆర్థిక సాయం చేయాలని ఆ సంఘం (లింగ బలిజ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇబ్రహీంపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీల్లోని కుల వృత్తుల వారికే కాకుండా బీసీ జాబితాలో ఉన్న వీరశైవ లింగాయత్‌లకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు. 90 శాతం పేదలుగా ఉన్న వీరశైవ లింగాయత్‌లకు బీసీ బంధు పథకాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఎం ఆనందప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి



హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి, భక్తులు

కడ్తాల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, భక్తి మార్గంలో నడవాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని అన్మాస్‌పల్లి వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం కమ్లీకర్ వెంకటేశ్, హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, అలంకరణ, పత్రిపూజ, హనుమాన్ చాలీసా పారాయణం, సత్యనారాయణ స్వామి వ్రతం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కడ్తాల్‌కు చెందిన వెంకటేశ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, ఉప సర్పంచ్ అనిల్, నాయకులు రాజాగౌడ్, నర్సింహాగౌడ్, కృష్ణయ్య, కుమార్, శ్రీరాములు గౌడ్, కేశవులు, సుధీర్‌రెడ్డి, యాదయ్య భరత్, రాఘవేందర్, శ్రీను, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్నదానం

లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి



మీల్స్ అండ్ వీల్స్‌ను ప్రారంభిస్తున్న కరుణాకర్‌రెడ్డి

కడ్తాల్: పేదల ఆకలి కష్టాలు తీర్చేందుకే అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు బీ కరుణాకర్‌రెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ చెన్నకిషన్‌రెడ్డి సతీమణి సుధా జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఉచిత అన్నదాన శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆకలిని తీర్చడమే లక్ష్యంగా మీల్స్ అండ్ వీల్స్ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 450 మందికి అన్నదానం చేసినట్లు ఆ క్లబ్ పీఆర్‌ఓ పాషా తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ చెన్నకిషన్‌రెడ్డి, క్లబ్ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మయ్య, బిచ్యానాయక్, మహేశ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు శేఖర్

ఇబ్రహీంపట్నం రూరల్: భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకుడు టీ శేఖర్ కోరారు. ఈ నెల 12న హైదరాబాద్‌లో జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. వార్డు సభ్యుడు నుంచి ప్రధాన మంత్రి వరకు భారత రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన, శిక్షణ కల్పించాలన్నారు. రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికీ పంచాలన్నారు.

కార్పొరేట్‌ను తలదన్నేలా..



విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలు



నోముల ప్రాథమికోన్నత పాఠశాల

- 'మన ఊరు - మన బడి'తో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ
- విద్యార్థులకు అన్ని సదుపాయాలు
- చదువుకోవడానికి చక్కటి వాతావరణం

మంచాల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు - మన బడి పథకంతో పాఠశాలలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే రీతిగా రూపురేఖలు దిద్దుకుంటున్నాయి. అందుకు నిదర్శనం మంచాల మండలం నోముల ప్రాథమికోన్నత పాఠశాలే. ఈ పాఠశాలకు మన ఊరు - మనబడి కింద దాదాపు పది లక్షల రూపాయలు మంజూరయ్యాయి. రూ. 7లక్షలతో పాఠశాల స్లాబ్ మరమ్మతులు, ప్రహరీ ఎత్తు పెంపు చేపట్టారు. మిగిలిన డబ్బుతో కిచెన్ షెడ్‌కు పైకప్పు, తాగు నీటి కోసం పైప్ లైన్ల ఏర్పాటు, సంపు నిర్మాణం చేపట్టారు. విద్యార్థుల కోసం 83 డ్యూయల్ డెస్క్ బెంచ్‌లు, 8 గ్రీన్ చాక్ బోర్డులు, 7 టేబుళ్లు ఏర్పాటు చేశారు. పాఠశాలకు రంగులు వేయడం జరిగింది. గ్రంథాలయంలో బుక్కులు ఉంచడానికి రాక్‌లు కొనుగోలు చేశారు. దీంతో ఒక్క సారిగా పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గతానికి భిన్నం



మన ఊరు - మన బడి పథకం కింద పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేశారు. పాఠశాలలో కొత్త వాతావరణం నెలకొంది. తోటి పిల్లలు కూడా ఈ పాఠశాలకే వస్తామంటున్నారు. మునుముందు కూడా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలి.
– హేమచంద్ర, 7వ తరగతి విద్యార్థి

మంచి పరిణామం



మన ఊరు –మన బడి పథకం అమలు చేయడం మంచి పరిణామం. ఈ పథకం ద్వారా పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. ఆహ్లాదకర వాతావరణం అందుబాటులోకి వచ్చింది. విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాం. దీంతో పిల్లల సంఖ్య పెరుగుతుంది. ఇప్పటికే ఇంగ్లిష్ మీడియం బోధనను ప్రారంభించాం.
– రాజిరెడ్డి, హెచ్‌ఎం, నోముల ప్రాథమికోన్నత పాఠశాల

'ఉప్పల' సేవల్లో తాముూ..

మద్దతు పలికిన యువకులు



ఉప్పల ట్రస్ట్ సేవలకు మద్దతు తెలుపుతున్న యువకులు

కడ్తాల్: మండలంలోని గోవిందాయిపల్లి తండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 40 మంది యువకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ చేస్తున్న ప్రజాహిత సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వచ్చారు. శనివారం విజేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌ను కలిసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా తండా యువకులు మాట్లాడుతూ.. ఉప్పల ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, తాము ఆకర్షితులమై సేవ చేయాలని భావించనట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, ఎంపీపీ నిర్మల, యువకులు నిరంజ, గోపి, వినోద్, రాజు, గోపీనాథ్, నరేశ్, గణేశ్, మల్లేశ్, తేజ, కల్యాణ్, శివరాం, వినోద్, రతన్, మహేశ్, సేవ్యా, కుమార్, సికింధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కడ్తాల్: మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 2000 – 2001 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు మైసిగండి మైసమ్మ ఆలయ సమీపంలోని ఓ రిసార్ట్‌లో కలిశారు. 23 ఏళ్ల తర్వాత మిత్రులందరూ ఒక చోట చేరి ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమ తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న వృత్తి, ఉద్యోగ వివరాలను, కుటుంబ నేపథ్యాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. నృత్యాలు చేస్తూ, పాటలు పాడి ఆనందోత్సవాలతో ఆత్మీయ సమ్మేళన వేడుక నిర్వహించారు. ఆపదలో ఉన్న చిన్ననాటి మిత్రులకు సహాయం అందించాలని తీర్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేందర్ యాదవ్, విజయ్, ప్రవీణ్, బీక్యానాయక్, సందీప్, పాండు, మల్లేశ్, రాజు, సుజాత, లావణ్య, మమత, పవిత్ర, సరిత, శిల్పలత, స్వప్న, రాజేశ్వరి పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ



అల్మాస్‌గూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట్: బడంగ్‌పేట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు మంత్రి సబితారెడ్డి స్పష్టం చేశారు. శనివారం అల్మాస్‌గూడ పరిధిలోని పలు డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని బడంగ్‌పేట, మీర్‌పేట్, జల్‌పల్లి ప్రాంతాల్లోని పది చెరువులను రూ. 40 కోట్లతో సుందరీకరిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో నియోజకవర్గానికి వందల కోట్లు నిధులు వస్తున్నట్లు వివరించారు. బడంగ్‌పేటను జిల్లాలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దే బాధ్యత బీఆర్ఎస్‌దే అన్నారు. కార్పొరేషన్లను అభివృద్ధికి చిరునామాగా తీర్చి దిద్దుతున్న సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత, కార్పొరేటర్లు ఎస్ స్వప్న, ఆర్ కవిత, ఏ రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జే పద్మ, ఆర్ మాధురి, బీ దీపిక, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆర్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎస్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో స్వర్ణయుగం



మీర్‌పేట: సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ దుర్గ

మీర్‌పేట: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మీర్‌పేట కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ ఎం దుర్గాదీప్‌లాల్ చౌహాన్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉత్సవంలా చేస్తున్న దశాబ్ది వేడుకల్లో ప్రజలంతా భాగస్వాములై పండుగలా జరుపుకుంటున్నారని అన్నారు. మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవతో కార్పొరేషన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో స్వర్ణయుగం నడుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, కార్పొరేటర్లు అనిల్‌యాదవ్, రాంచందర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌ఓ అంజన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రించాలి

తలకొండపల్లి: ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డీ తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గుర్తింపు లేని స్కూళ్లు, కళాశాలలను రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, అవినీతిపై ఉన్న శ్రద్ధ, ప్రజా సంక్షేమంపై లేదని ఆరోపించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబానికి తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: పేదల ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశు చేయూతనందిస్తున్నారు. మండలంలోని జూలపల్లికి చెందిన శాంతయ్య ఇటీవల నూతన ఇంటి నిర్మాణం చేపట్టారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి నిర్మాణ పనులు ఆపేశాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ట్రస్టు సభ్యులతో శాంతయ్య ఇంటి నిర్మాణానికి సిమెంట్, స్టీల్, ఇసుక, కాంక్రీట్ తదితర సామగ్రిని శనివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని బండరావిరాల గ్రామంలో రూ. 5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం ఎంపీటీసీ దంతూరి అనితామహేందర్‌గౌడ్, సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు నాగేష్, అరుణ్‌కుమార్ గౌడ్, శివశంకర్, రాజేష్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ట్రాన్స్‌ఫార్మర్ ఆపి విద్యుత్ తీగలను పట్టుకున్న యువ రైతులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం – మంచాల మార్గంలో పైపుల ఫ్యాక్టరీ వద్ద వ్యవసాయ బావులు, బోర్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. తీగలు కిందకు వేలాడుతుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలకు సైతం అందేంత ఎత్తులో విద్యుత్ తీగలు ఉండడంతో వాటికి కర్రలు కట్టారు. సమస్యను విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు కిషోర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మాధవరెడ్డి ఆరోపించారు. ప్రమాదాలు జరిగితే విద్యుత్‌శాఖ అధికారులే బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు.

సంస్కరణలతో సుపరిపాలన



కడ్తాల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్



ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్

కడ్తాల్: సీఎం కేసీఆర్ అద్భుతమైన సంస్కరణలు చేపట్టి సుపరిపాలన అందుబాటులోకి తెచ్చారని ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో వివిధ స్థాయిల్లోని పాలన విభాగాల పునర్విభజన చేపట్టిందన్నారు. పాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో పరిపాలన వ్యవస్థ ప్రజలకు మరింత చేరువైందన్నారు. ప్రజలకు దూరాభారం తగ్గడంతో పాటు, పర్యవేక్షణ సులభతరమైందని పేర్కొన్నారు. దీంతో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని వారు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అద్భుత విజయాలు సాధించడం జరిగిందన్నారు. అనంతరం మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, వైస్ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఎంపీవో మధుసూదనాచారి, మోత్యానాయక్, శ్రీహరి, అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తులసీరాం, సులోచన సాయిలు, మంజుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటీలో శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీల్లో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని చైర్మన్ రాంపాల్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు చెన్నకేశవులు, సుజాత, కమిషనర్ శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్లు దామోదర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపు సుదర్శన్‌రెడ్డి అడుగులు

- బీఆర్ఎస్‌ను వీడనున్న యాచారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్ నారాయణరెడ్డి
- త్వరలో 250 మందితో హస్తం గూటికి
- మద్దతుదారులతో ఆత్మీయ సమావేశం



ఆత్మీయ సమావేశంలో సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు

యాచారం: బీఆర్ఎస్‌కు యాచారం మండలంలో భారీ షాక్ తగలనుంది. యాచారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు కట్టికొమ్ముల నారాయణరెడ్డితో పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పార్టీని వీడేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మొగుళ్లవంపు గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో శనివారం సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డిలు తమ మద్దతుదారులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. యాచారం, కొత్తపల్లి, నక్కగుట్ట తండా, కురిమిద్ద తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నాయకులతో పాటు వైఎస్సార్ టీపీ రాష్ట్ర నాయకురాలు అమృతాసాగర్, కేసరి సాగర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలను యాచారానికి పిలిపించి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేకపోవడం, అవమానాలు భరించలేకనే పార్టీని వీడుతున్నట్లు నాయకులు తెలిపారు. త్వరలో 250 మందికి పైగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు నాయిని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్‌లో ఎంతో మంది అసంతృప్తులు ఉన్నారని, ప్రతి గ్రామంలో వారిని కలిసి కాంగ్రెస్‌లో చేరే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. యాచారం, కొత్తపల్లి గ్రామాల్లో మంచి పట్టున్న సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డిలు పార్టీని వీడడంతో బీఆర్ఎస్‌కు తీవ్ర నష్టం జరగనుంది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రెడ్డి వెంకట్‌రెడ్డి, కే భూపతిరెడ్డి, రెడ్డి సుధీర్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై సమాచారమివ్వరా?

- ఎంపీడీవోపై ఎంపీపీ ఆగ్రహం
- చర్యలు తీసుకోవాలని డిమాండ్



మాట్లాడుతున్న ఎంపీపీ

కడ్తాల్: బీసీలకు ఆర్థిక ప్రోత్సాహం, వారి అభ్యున్నతి కోసం చేపట్టిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల పథకం లబ్ధిదారుల ఎంపికలో తనకు ఎంపీడీవో కనీస సమాచారం ఇవ్వడం లేదని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాట్లాడారు. గిరిజన ప్రజా ప్రతినిధిననీ తనను చులకనగా చూస్తూ మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాడని ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో కనీస సమాచారం ఇవ్వలేదని మండిపడ్డారు. ఇదేం పద్ధతని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే చెప్పారని బుకాయిస్తున్నారని ఆరోపించారు. గిరిజన మహిళా ఎంపీపీనని కూడా చూడకుండా నిర్లక్ష్యం చేస్తూ ఎమ్మెల్యే ప్రోత్సాహంతో ఎంపీడీవో తనను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన నియమ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఎంపీడీవో తీరును కలెక్టర్ తోపాటు, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ప్రివిలేజ్ కమిటీకి పిర్యాధు చేస్తానని తెలిపారు. ఎంపీడీవోను జిల్లా పరిషత్‌కు సరెండర్ చేయాలని కోరారు.

రాజీ మార్గమే రాజమార్గం



జాతీయ లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి స్వరూప

ఆమనగల్లు: కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని ఆమె అన్నారు. పట్టణంలోని ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. లోక్ అదాలత్‌లో మొత్తం 2,778 పిటీ కేసులు, 63 క్రిమినల్ కేసులు రాజీ అయ్యాయి. అంతకుముందు న్యాయమూర్తి మాట్లాడుతూ.. కేసులు పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ చక్కని మార్గమన్నారు. క్షణికావేశంలో చేసిన చిన్నచిన్న తప్పులకు కోర్టుల చుట్టూ తిరగకుండా ఇరు వర్గాలు రాజీపడి కేసులను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. రాజీ పడడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఆంజనేయులు యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, న్యాయవాదులు శేఖర్, రామకృష్ణ, గణేశ్, మల్లేశ్, మధు, బిక్య, శేఖర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఆమనగల్లులో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

ఆమనగల్లు: ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ అన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెన్షన్‌ను అదనంగా రూ.1000 పెంచిందని ఆమె చెప్పారు. శనివారం పట్టణంలోని జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, యూత్ ప్రెసిడెంట్ వెంకటేశ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు శంకర్, వెంకటయ్య, కొండల్ గౌడ్, మల్లేశ్, ప్రభాకర్, ఆనంద్, యాదగిరి, శ్రీను, సైదులు, శంకర్, రాములు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్ పెంపుపై హర్షం

ఆమనగల్లు: దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 1000 పెంచడంపై ఆ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బీ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పెన్షన్ పెంచడంపై సంతోషం వ్యక్తం చేసి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సంఘం కల్వకుర్తి ఇన్‌చార్జి వెంకటయ్య, నాయ కులు కొండల్‌గౌడ్, మల్లేశ్, ప్రభాకర్, ఆనంద్, యాదగిరి, శ్రీను, సైదులు, శంకర్, రాములు పాల్గొన్నారు.